రాగం :　　　　　　　　రచన :

తాళం :　　　　　　　　సంగీతం :

గానం :

# 156. ఎంత మధురమో

ప॥ ఎంత మధురమో ఎంతెంత పదిలమో

ఎంత మధురమో ఎంతెంత పదిలమో

మన తెలుగు భాష మకరందాల మంజూష ఓ...

ఎంత మధురమో ఎంతెంత పదిలమో

మన తెలుగు భాష మకరందాల మంజూష ఓ...

ఎంత మధురమో ఎంతెంత పదిలమో

అ॥ప॥ పరభాషలు నోచుకోని సంగీతమాధుర్యం ఆ.... ॥2॥

ప్రపంచ భాషల్లో అగ్రగామి మన భాష ॥ఎంత॥

చ॥1 ఏ భావనసైనా స్పష్టంగా అందించేది తెలుగుభాష

ఏ భాష ఆర్తినైనా అనువదించగల భాష తెలుగు భాష

ఏ భావనసైనా స్పష్టంగా అందించేది తెలుగుభాష

ఏ భాష ఆర్తినైనా అనువదించగల భాష తెలుగు భాష

ఏనాటిదీ తెలుగు భాష - ఎప్పటిదీ మధుర వాచిక పోష

నన్నయ తిక్కన్న ఎర్రన్నలకు పూర్వమె ప్రభవించిన ప్రాచీన భాష ॥ఎంత॥

చ॥2 పురాణాలకు ముందే పురులు విప్పిన భాష

ప్రబంధాలలో గుప్పున పరిమళించిన భాష

పురాణాలకు ముందే పురులు విప్పిన భాష

ప్రబంధాలలో గుప్పున పరిమళించిన భాష

గురజాడ రాయప్రోలు గిడుగుల సృజనలతో ॥2॥

అందలాలకెక్కిన అపురూపమైన భాష ॥ఎంత॥